
లింగాలఘనపురం : చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ విజయా కుమారస్వామి


చిల్పూరు : చిన్నపెండ్యాలలో చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ లింగారెడ్డి

# ఊరూరా బతుకమ్మ చీరెల పంపిణీ

- ఆడబిడ్డలకు అందించిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు
- సంబురంగా స్వీకరిస్తున్న మహిళలు


రఘునాథపల్లి : మాదారంలో బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ రాంరెడ్డి

లింగాలఘనపురం, అక్టోబర్ 6 : మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆడబిడ్డలకు బతకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, రేషన్ డీలర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. బండ్లగూడెంలో సర్పంచ్ విజయ కుమారస్వామి మాట్లాడారు. సీఎం కేసీఆర్ అన్ని మతాల వారిని సమానంగా ఆదరిస్తున్నారన్నారు. దసరాకు బతకమ్మ చీరెలు, రంజాన్, క్రిస్మస్‌కు దుస్తుల పంపిణీ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, విండో చైర్మన్ మల్ల శ్రీశైలం, సాదం విజయ మనోహర్, బూడిద జయా రాజేశ్వర్‌గౌడ్, కార్యదర్శి ప్రవీణ్, బీ ప్రవీణ్‌కుమార్, కారోబార్ బోయిని సురేశ్‌కుమార్, సీఏ సుజాత, రేషన్ డీలర్లు మద్దెల అంజయ్య, కొడితాల రామ్మోహన్, నీలం భిక్షపతి, రంపె అశోక్ పాల్గొన్నారు.

**చిల్పూరులో..**

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల, వంగాలపల్లిలో శుక్రవారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎం లింగారెడ్డి, సర్పంచ్ అరూరి ప్రణీతా ప్రదీప్‌కుమార్ బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవడానికి కానుకగా సీఎం కేసీఆర్ అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఇల్లందుల హరిబాబు, పంచాయతీ కార్యదర్శులు శేషరెడ్డి, స్నేహ, అంగన్‌వాడీ టీచర్లు అరుంధతి, రమ, రేణుక, రేషన్ డీలర్లు అనురాధ, స్వామి పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పాలనలోనే పండుగలకు గుర్తింపు**

రఘునాథపల్లి : స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని పండుగలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారని సర్పంచ్ గుడి రాంరెడ్డి అన్నారు. మండలంలోని మాదారంలో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరెలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రంలోలో సీఎం కేసీఆర్ చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు పలు రాష్ట్రాలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరూరి శ్రీనివాస్, ఉమ్మగొని ఉప్పలయ్య, రేసు కుమార్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**సీఎం కానుక బతుకమ్మ చీరెలు**

**ఎంపీపీ సావిత్రి**

దేవరుప్పుల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి బతుకమ్మ పండుగకు అందిస్తున్న చీరెలు మహిళలకు కేసీఆర్ పండుగ కానుకగా అందిస్తున్నారని ఎంపీపీ బస్వ సావిత్రి అన్నారు. సీతారాంపురంలో శుక్రవారం బతుకమ్మ చీరె పంపిణీని ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు చీరెలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమా మహేశ్వర్, ఏపీఎం వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ పాషా, సీసీ రాంచంద్రయ్య పాల్గొన్నారు.

**స్టేషన్ ఘన్‌పూర్‌లో..**

స్టేషన్ ఘన్‌పూర్ : మండలంలోని చాగల్లు గ్రామంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోగుల సారంగపాణి శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని మతాలను సమానంగా చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్న రజితా రాజేశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కనకం గణేశ్, బీఆర్ఎస్ మండల వైస్ ప్రెసిడెంట్ అన్నెపు ఐలయ్య, గ్రామ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, గ్రామ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేశ్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల నర్సింగం, సిరికొండ రమణ, మాదారపు సందీప్, ముప్పిడి వెంకటేశ్, చేపూరి రమేశ్, జక్కుల మహేశ్, కారోబార్ చిరంజీవి పాల్గొన్నారు.


స్టేషన్ ఘన్‌పూర్ : చాగల్లులో చీరెలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సారంగపాణి


దేవరుప్పుల : సీతారాంపురంలో చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సావిత్రి

## బాధితులకు ఉషా దయాకర్‌రావు పరామర్శ

దేవరుప్పుల, అక్టోబర్ 6: కాంగ్రెస్ నాయకుల దాడిలో గాయపడి జనగామ ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితులు మేడ చిరంజీవి, ఇంటి మల్లారెడ్డిని ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. మంత్రిని దూషించడం తగదని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా ? అని మండిపడ్డారు. దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, రెచ్చగొట్టే అల్లర్లను ప్రేరేపించాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, కొల్లూరు సోమయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త జలేందర్‌రెడ్డి, గడ్డం రాజు, మేడ విద్యాసాగర్, ఎం నర్సింహ, పల్లెర్ల నవీన్, మేడ దయాకర్, మేడ సోమ నర్సయ్య, ఎన్నం చంద్రమౌళి పాల్గొన్నారు.


బాధితులను పరామర్శిస్తున్న ఉషాదయాకర్‌రావు

**అడవికి కోతుల తరలింపు**

అడవులు అంతరించి పోతుండడంతో జనావాసాలకు కోతులు వస్తున్నాయని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో కోతులను పట్టి అడవులకు తరలిస్తుండగా శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోతులు గ్రామాల్లో అధిక సంఖ్యలో ఉండడం వల్ల అనేక రకాలుగా జనం నష్టపోతున్నారన్నారు. కోతులను పట్టి అడవుల్లో వదిలివేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు ఏల సుందర్‌ను అభినందించారు. దీంతో ప్రజలకు కోతుల బెడద తప్పుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఆర్పీఎస్ మండల కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.


కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో సర్పంచ్ జయ రాజేశ్వర్‌గౌడ్

## స్వచ్ఛంద సంస్థల సేవలు వినియోగించుకోవాలి

లింగాలఘనపురం, అక్టోబర్ 6 : స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని నవాబుపేట సర్పంచ్ బూడిద జయారాజేశ్వర్ గౌడ్ సూచించారు. హైదరాబాద్‌కు చెందిన సీఎస్ఆర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి సహకారంతో ఇక్కడ మహిళల కోసం శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కేంద్రంలో 50 మంది మహిళలకు 30 రోజులు శిక్షణ ఇస్తారన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ఇన్‌చార్జి రాజశేఖర్, సీఏలు బూడిద అంజయ్య గౌడ్, స్వరూప, స్వాతి తదితరులు పాల్గొన్నారు.


గర్జన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

## గర్జన సభను విజయవంతం చేయాలి

రఘునాథపల్లి, అక్టోబర్ 6: జిల్లా కేంద్రంలో ఈనెల 8న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించే భవన నిర్మాణ కార్మికుల గర్జన సభను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా నాయకుడు ఆది సాయన్న పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా మండలంలోని గబ్బెట, కోడూరు, శ్రీమన్నారాయణపురం, భాంజీపేట్, ఇబ్రహీంపూర్, మండెలగూడెం, మేకలగట్టు గ్రామాల్లో సీపీఐ నాయకులు ప్రచారం చేశారు. అనంతరం మండల కేంద్రంలో సభకు పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకురాలు పాతూరి సుగుణమ్మ, నాయకులు కావాటి యాదగిరి, మధు, ముప్పిడి ఎల్లయ్య, గొరిగె సోమన్న, చాడ ఎల్లయ్య, మడికంటి సోమయ్య, బాల్నే ఉదయ్, అంజయ్య, జయమ్మ, రాములు, కవిత, మణెమ్మ, రజిత, భిక్కునాయక్ పాల్గొన్నారు.

## ఎపిక్ నంబర్ స్లిప్‌ల అందజేత

బచ్చన్నపేట, అక్టోబర్ 6 : మండలంలో ఓటరు గుర్తింపు కార్డుల ఎపిక్ నంబర్లు మార్పు చేసిన స్లిప్‌లను బీఎల్‌వోలు ఓటర్లకు అందించనున్నట్లు తహసీల్దార్ విశాలాక్షి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల బీఎల్‌వోలు సంబంధిత స్లిప్‌లను ఓటర్లకు అందిస్తారన్నారు. కొత్త ఎపిక్ కార్డు నంబర్‌తోనే గుర్తింపు కార్డు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఓటరు జాబితాలోనూ కొత్త ఎపిక్ నంబర్ ఉంటుందన్నారు. బీఎల్‌వోలు త్వరగా అందరికీ అందించాలన్నారు. ఆమె వెంట ఆర్ఐ ఆంద్రయ్య, సీనియర్ అసిస్టెంట్ సుమన్, సిబ్బంది పాల్గొన్నారు.

## బూర్ల శంకర్‌కు సన్మానం

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 6 : మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా డైరెక్టర్‌గా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బూర్ల శంకర్ ఎన్నికయ్యారు. శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు శంకర్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, ఎంపీటీసీ రజాక్ యాదవ్, చెన్నూరి వెంకటేశ్వర్లు, కడియం యువసేన మండల అధ్యక్షుడు జీడి ప్రసాద్, మండల ప్రచార కార్యదర్శి బూర్ల రాజు, బూర్ల శ్రీను, బూర్ల తిరుపతి, మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్, ఆరెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.


బూర్ల శంకర్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు